నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
nipuna
Every Wednesday Free Suppliment
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
1 నవంబర్ 2023
పేజీలు 8




# వినూత్నం.. విభిన్న కోర్సులు

ప్రామాణిక విద్యను అందించే పేరుగాంచిన సంస్థలో డిగ్రీ లేదా పీజీ చేయాలని ఉందా? విలువలతో కూడిన విలక్షణమైన విద్యను అందిస్తున్న ప్రఖ్యాత సంస్థలో చేరాలని ఉందా? పేదరికం శాపం అని భావిస్తున్నారా? ఎంట్రన్స్ టెస్ట్‌లో ప్రతిభ చూపిస్తే చాలు ప్రవేశాలు కల్పించే సంస్థ అజీమ్ ప్రేమ్‌జీ యూనివర్సిటీ. ప్రసిద్ధ కోర్సులు.. రూ. లక్షల్లో ఫీజు అయినా అల్పాదాయ వర్గాలకు అంతా ఉచితం. ఏటా యూజీ, పీజీ కోర్సుల్లో ప్రవేశాలు జరుగుతాయి. ఆదాయాన్ని బట్టి కొందరికి ఉచితంగా, మరికొందరికి రాయితీలతో కోర్సులను అందిస్తుంది ఈ యూనివర్సిటీ. విభిన్నమైన ఉపాధికి భరోసానిచ్చే కోర్సులు ఇక్కడ ప్రత్యేకం ప్రస్తుతం యూజీ, పీజీ ప్రవేశాలకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో ఆ వివరాలు సంక్షిప్తంగా...



## అజీమ్ ప్రేమ్‌జీ యూనివర్సిటీలో పేద విద్యార్థులకు ఉచిత విద్య

### నేపథ్యం

- 2011లో లాభాపేక్షలేని విద్యాసంస్థగా యూజీసీ 2ఎఫ్ సెక్షన్ కింద దీన్ని బెంగళూరులో ప్రారంభించారు. దీనికంటే ముందు 2000 సంవత్సరం నుంచి అజీమ్ ప్రేమ్‌జీ ఫౌండేషన్ ప్రాథమిక విద్యపై దేశ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభివృద్ధి కోసం పనిచేసింది. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతోపాటు వారిలో సామాజిక స్పృహ పెంచడానికి ఈ విశ్వవిద్యాలయం కృషి చేస్తుంది.

**ప్రత్యేకతలు:** నిష్ణాతులైన అధ్యాపక బృందం, పూర్తిస్థాయిలో ఆధునిక వసతులు, ఆహ్లాదకరమైన వాతావరణం లాంటి ప్రత్యేకతలతో బెంగళూరులో ఈ విశ్వవిద్యాలయంలో ఆయా కోర్సులను నిర్వహిస్తున్నారు.

- ఈ సంస్థ స్పష్టంగా పేర్కొన్న సామాజిక ప్రయోజనం. ఒక సంస్థగా న్యాయమైన, సమానమైన, మానవత్వ, స్థిరమైన సమాజాన్ని నిర్మించడానికి విద్య దోహదం చేస్తుందనే ఆలోచనకు ప్రతిరూపం ఈ సంస్థ.
- విద్య ద్వారా సమాజంలో మార్పు వస్తుందనే లక్ష్యంతో ఆలోచనలు, స్వయం ప్రతిపత్తిగల వ్యక్తుల సామర్థ్యాన్ని పెంచడం వంటి విస్తృత ప్రయోజనాల కోసం దీన్ని ప్రారంభించారు.
- గొప్ప సామర్థ్యం, సమగ్రత, సామాజిక నిబద్ధతతో కూడిన గ్రాడ్యుయేట్లను దేశానికి అందించడం, విద్య, అభివృద్ధి, అనుబంధ రంగాల్లో పరిశోధనల ద్వారా విస్తరించడం, న్యాయవాద, ప్రజా కమ్యూనికేషన్ ద్వారా ఎడ్యుకేషన్, డెవలప్‌మెంట్ రంగాల్లో పాలసీలు, ఆచరణాత్మక మార్పుల కోసం కృషి చేయడం కోసం దీన్ని ఏర్పాటుచేశారు.

### విభిన్న కరికులం

- ఆసక్తి, ఉత్సుకత కలిగించే విధంగా కరికులం, కోర్సులను రూపొందించారు.
- అధ్యాపకులు అభ్యాసానికి ఫెసిలిటేటర్లుగా వ్యవహరిస్తారు. దీనివల్ల బోధనాపద్ధతులు, అభ్యాస అనుభవాలను రూపొందించడంలో గణనీయమైన స్వయం ప్రతిపత్తి ఉంది.
- కోర్సు కంటెంట్ ప్రశ్నించే విధంగా, దాన్ని రిఫ్లెక్ట్ అయ్యే విధంగా రూపొందించారు. తరగతి గదిలోపల, బయట కూడా కరికులంలోని అంశాలను విద్యార్థులు చర్చించే విధంగా ఉంటాయి. సంభాషణల్లో నిమగ్నం అయ్యేలాంటి అంశాలు కరికులంలో ఉంటాయి.
- కాన్సెప్ట్‌లో నేర్చుకునే అంశాలు క్షేత్రస్థాయిలో ప్రాక్టీస్ ద్వారా మాత్రమే పూర్తిస్థాయిలో అవగతమయ్యే విధంగా, వాస్తవికత ఆధారంగా విషయాలను తెలుసుకునేలా ఉంటాయి.

**అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులు**

**బీఎస్సీ:** బయాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ అండ్ సస్టెయినబిలిటీ, మ్యాథ్స్

- నాలుగేండ్ల కోర్సులు ఇవి

**డ్యూయల్ డిగ్రీ ఇన్ సైన్స్ అండ్ ఎడ్యుకేషన్**

- బీఎస్సీ– బీఈడీ
- బీఎస్సీ (బయాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్, మ్యాథ్స్)తోపాటు టీచర్ ఎడ్యుకేషన్ ఈ కోర్సు ప్రత్యేకత
- ఇది నాలుగేండ్ల ఫుల్‌టైం రెసిడెన్షియల్ ప్రోగ్రామ్
- బీఏ (ఎకనామిక్స్), బీఏ ఇంగ్లిష్, బీఏ (ఫిలాసఫీ), బీఏ (హిస్టరీ), బీఏ (సోషల్ సైన్స్)

### క్యాంపసుల వారీగా ఆఫర్ చేస్తున్న కోర్సులు

**భోపాల్:–** బీఏ ఆనర్స్ (ఎకనమిక్స్/ఇంగ్లిష్ లేదా హిస్టరీ), బీఎస్సీ బయాలజీ

**బెంగళూరు:–** బీఏ ఆనర్స్ (ఎకనమిక్స్, ఇంగ్లిష్, హిస్టరీ, ఫిలాసఫీ, సోషల్ సైన్స్), బీఎస్సీ ఆనర్స్ (బయాలజీ, కెమిస్ట్రీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ అండ్ సస్టెయినబిలిటీ, మ్యాథ్స్, ఫిజిక్స్), బీఎస్సీ బీఈడీ (బయాలజీ, కెమిస్ట్రీ, మ్యాథ్స్, ఫిజిక్స్)

**నోట్:** సెమిస్టర్ పొడవునా అజీమ్ ప్రేమ్‌జీ ఫౌండేషన్ దగ్గర ఫీల్డ్ అప్రెంటిస్ ఉంటుంది.

**పోస్ట్‌గ్రాడ్యుయేట్ కోర్సులు**

- ఎంఏ (ఎడ్యుకేషన్)
- ఇది రెండేండ్ల ఫుల్‌టైం కోర్సు
- బెంగళూరు, భోపాల్ క్యాంపస్‌ల్లో దీన్ని ఆఫర్ చేస్తున్నారు.

**మాస్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్**

Azim Premji Foundation

- ఇది రెండేండ్ల ఫుల్‌టైం కోర్సు
- భోపాల్ క్యాంపస్‌లో దీన్ని అందిస్తున్నారు

**ఎంఏ (డెవలప్‌మెంట్)**

- ఇది రెండేండ్ల ఫుల్‌టైం కోర్సు
- దీన్ని బెంగళూరు క్యాంపస్‌లో అందిస్తున్నారు

**ఎంఏ (ఎకనమిక్స్)**

- బెంగళూరు క్యాంపస్‌లో ఈ కోర్సు ఉంది
- రెండేండ్ల ఫుల్‌టైం కోర్సు

మిగతా 6వ పేజీలో..